తెలుగు దినపత్రిక

ప్రభాత jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

jayabherinews

06-07-2024

శనివారం

మల్కాజిగిరి

సంపుటి : 01 | సంచిక : 312 | పేజీలు : 8 | వెల : 4



జయభేరి దినపత్రిక జయభేరి చానల్లో నికార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా..

ఆసక్తి కలిగిన యువతీ యువకులకు అవకాశం

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత

jayabherinews@gmail.com

jayabheridaily.com

+91 9391 544 889

JB జయభేరి









# టీజీపీఎస్సీ ముట్టడికి యత్నం

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయ ముట్టడికి నిరుద్యోగ ఐకాస పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. 30 లక్షల మందితో 'నిరుద్యోగుల మార్చ్' నిర్వహించనున్నట్లు జేఏసీ ప్రకటించింది. ఈ పిలుపు మేరకు జిల్లాల నుంచి నిరుద్యోగ యువత నగరం బాటపట్టారు. ఈ సందర్భంగా టీజీపీఎస్సీ కార్యాలయం వద్ద భారీగా పోలీసులు మోహరించారు. నిరుద్యోగులు మార్చ్‌ను ప్రభుత్వం ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది.

**జయభేరి, హైదరాబాద్, జూలై 5:**

జిల్లాల నుంచి హైదరాబాద్‌కు నిరుద్యోగులు, విద్యార్థిసంఘాల నాయకులు రాకుండా అక్రమ అరెస్టులకు పాల్పడుతుంది. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, బీజేవైఎం, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులను అదుపులోకి తీసుకుంటున్నారు. కొందరు నాయకులను గృహ నిర్బంధంలో ఉంచుతున్నారు.హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో ప్రత్యేకంగా చెక్ పాయింట్లు ఏర్పాటుచేసింది. జిల్లాల నుంచి వస్తున్న ప్రతివాహనాన్ని పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపుతున్నారు. హైదరాబాద్‌లో అశోక్‌నగర్, ఉస్మానియా యూనివర్సిటీలు, లైబ్రరీలు, స్టడీ సర్కిళ్లు, స్టడీ రూమ్‌లతోపాటు అనేక ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ నేతలను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు చేసి నిర్బంధంలో పెట్టినట్లు తెలుస్తోంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు అంటున్నారు. ప్రభుత్వం దిగొచ్చేదాకా వెనుకడుగు వేసేదే లేదంటూ హెచ్చరిస్తున్నారు. సోషల్ మీడియాలోనూ మద్ధతుగా పోస్టులు వెలుస్తున్నాయి.రాష్ట్రంలో గ్రూప్ 2, 3 పోస్టులను పెంచి డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహించాలని, గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని, ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాలని, జీవో 46 రద్దుతోపాటు డీఎస్సీని 3 నెలల పాటు వాయిదా వేసి.. అక్టోబర్‌లో 25 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. వీటితోపాటు నిరుద్యోగ భృతి కింద రూ.4 వేలు ఇవ్వాలని, గురుకుల టీచర్ పోస్టుల భర్తీలో రిలింక్విష్‌మెంట్ విధానం అమలుచేయాని జేఏసీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరుద్యోగులు కదం తొక్కుతున్నారు.

**ప్రతిపక్షాలు, ఇతర వర్గాల సంపూర్ణ మద్దతు..**

ఉద్యోగాల సాధన కోసం నిరుద్యోగులు నిత్యం ఉద్యమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చేంత వరకు వారి పక్షాన నిలబడి, ఉద్యమానికి బాసటగా నిలుస్తామని ప్రతిపక్షాలు ప్రకటించాయి. ఇప్పటికే నిరుద్యోగుల ఉద్యమానికి బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఇతర రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు మద్దతు ఇచ్చాయి. ఓయూతోపాటు రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో కూడా నిరసనలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ బహిష్కృత నేత బక్క జడ్సన్, ఫ్యాకల్టీ అశోక్ తమ ఇండ్లలోనే ఆమరణ నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు.

**విద్యార్థి నాయకుల అరెస్టు దుర్మార్గం: కేటీఆర్**

విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టు చేయడం పట్ల మాజీమంత్రి కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. విద్యార్థుల శాంతియుత నిరసనపై ప్రభుత్వం నియంతృత్వంతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తమ డిమాండ్లు తెలపాలనుకున్న విద్యార్థి నాయకుల అరెస్టు దుర్మార్గమన్నారు. ఎన్నికల ముందు నిరుద్యోగులతో రాహుల్ గాంధీ భేటీ ఏర్పాటు చేశారని, కానీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులను అణచివేసే ప్రయత్నం చేస్తోందని వెల్లడించారు. ప్రభుత్వం ఈ ఆందోళనలపై స్పందించి వెంటనే డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.



# నిరుద్యోగులు ఆందోళన చెందొద్దు

- జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం - సీఎం రేవంత్ రెడ్డి

నిరుద్యోగుల ఆందోళనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని స్పష్టం చేశారు. ఏ ఒక్కరూ ఆందోళన చెందవద్దని సూచించారు.

...మిగతాది 2 లో

# దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేయండి

- సిద్ధరామయ్యకు ఎడియూరప్ప సవాలు

**- జయభేరి, బెంగళూరు జూలై 5:**

కర్నాటక అసెంబ్లీని రద్దు చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్లాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు బిజెపి అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి బిఎస్ ఎడియూరప్ప సవాలు విసిరారు. ఇప్పుడు ఎన్నికలు జరిగితే బిజెపి 140 నుంచి 150 సీట్లు గెలుచుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.గురువారం బిజెపి రాష్ట్ర ప్రత్యేక కార్యవర్గ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ కర్నాటక ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన నిరుపయోగ హామీలు, ధన బలం, కండబలాన్ని వ్యతిరేకించారని, ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బిజెపిని గెలిపించారని చెప్పారు. ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు దమ్ముంటే అసెంబ్లీని రద్దు చేసి మళ్లీ ఎన్నికలకు వెళ్లాలని, అప్పుడే మీ పరిస్థితి ఏమిటో మీకు తెలుస్తుందని ఎడియూరప్ప అన్నారు. కర్నాటక అసెంబ్లీ సంఖ్యబలం 224 కాగా లోక్‌సభ స్థానాల సంఖ్య 28. లోక్‌సభ ఎన్నికలలో బిజెపిజెడిఎస్ కూటమి 19 సీట్లు గెలుచుకుందని, 142 అసెంబ్లీ సెగ్మెంట్లలో బిజెపి మెజారిటీ సాధించిందని ఎడియూరప్ప తెఇపారు.కేవలం ఏడాది క్రితం 134 స్థానాలు గెలుచుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, పలువురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలలో కాంగ్రెస్ వెనుకబడి పోయిందని ఆయన తెలిపారు. ఏడాదిలోనే కాంగ్రెస్ రాష్ట్రంలో ప్రజాదరణ కోల్పోయిందనడానికి ఇదే నిదర్శనమని ఆయన చెప్పారు. అవినీతికి పాల్పడుతూ, ప్రజాశ్రేయస్సును విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారంలో కొనసాగే నైతిక హక్కు లేదని ఆయన చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ ధన, భుజబలాన్ని పట్టించుకోకుండా ప్రధాని నరేంద్ర మోడీపై విశ్వాసాన్ని చూపారని ఆయన చెప్పారు.



# ప్రత్యేక సలహాదారుడిగా కేశవరావు

**జయభేరి, హైదరాబాద్ జూలై 5:**

: మాజీ ఎంపీ కేశవరావుకు తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుడిగా క్యాబినెట్ ర్యాంక్ ఇవ్వాలని అనుకుంటున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. కేశవరావు రాజీనామా విషయంలో కాంగ్రెస్ పార్టీ అంతా కలిసి నిర్ణయం తీసుకున్నట్లు సిఎం చెప్పారు. ఢిల్లీ

...మిగతాది 2 లో

# ఆర్థికంగా ఆదుకోండి

**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 5:**

ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన ముగిసింది. రెండో రోజు పర్యటనలో భాగంగా ఆయన శుక్రవారం ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోభేటీ అయ్యారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఆదుకోవాలని.. తగిన చేయూత ఇవ్వాలని కోరారు. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నిర్మాణాలకు నిధులు, అప్పులకు అనుమతుల సడలింపు వంటి అంశాలపై చర్చించారు. అలాగే, వివిధ పథకాలకు రావాల్సిన పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరారు. సుమారు అరగంట పాటు వీరి సమావేశం సాగింది. ఆయనతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని

...మిగతాది 2 లో



# పీఎం కిసాన్ యోజన @8 వేలు



**జయభేరి, న్యూఢిల్లీ, జూలై 5:**

వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమం కోసం 2019లో కేంద్రం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని ప్రారంభించింది. చిన్న, సన్నకారు రైతులను ఆర్థికంగా ఆదుకోవడమే లక్ష్యంగా ఏటా రూ.6 వేల పెట్టుబడి సాయం అందిస్తోంది. మూడు విడతల్లో ఈ సాయాన్ని రైతుల ఖాతాల్లో నేరుగా సమ చేస్తోంది. ఇదిలా ఉంటే.. మోదీ 3.0 పాలనలో రైతులకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం నిర్ణయించింది. ఈక్రమంలో 2024-24 బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి కేటాయింపులపై కసరత్తు చేస్తోంది. ఈమేరకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా

...మిగతాది 2 లో

▸▸ మొదటిపేజీ తరువాయి

## నిరుద్యోగులు ఆందోళన చెందొద్దు

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తప్పకుండా నిరుద్యోగులకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు, స్వార్థపూరిత శక్తుల కుట్రలకు నిరుద్యోగులు బలి కావద్దని నిరుద్యోగులకు సూచించారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో ఇష్టమొచ్చినట్లు నిబంధనలు మార్చితే తలెత్తే చట్ట పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం చేసినట్లు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే నిరుద్యోగులకు న్యాయం జరగకపోగా.. ఇప్పుడున్న నోటిఫికేషన్లు కూడా రద్దయ్యే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారం తమ ప్రభుత్వం ఇప్పటికే 28,942 ఉద్యోగ నియామకాలు చేపట్టిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఏళ్లకు ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 నియామకాలకు ఉన్న కోర్టు చిక్కులన్నింటిని అధిగమించిందని చెప్పారు.

**జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం - సీఎం రేవంత్**

జాబ్ క్యాలెండర్ ప్రకారం పోటీ పరీక్షలు నిర్వహించి, ఉద్యోగాలు భర్తీ చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లోనే చర్చించి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నియామక పరీక్షలు, వివిధ బోర్డులు నిర్వహించే పరీక్షలతో ఆటంకాలు ఏర్పడకుండా నిరుద్యోగులకు పూర్తి న్యాయం జరిగేలా క్యాలెండర్ రూపొందిస్తామన్నారు. ఇంత కీలకంగా తమ ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో కసరత్తు చేస్తుంటే కొందరు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని సీఎం మండిపడ్డారు. కొందరు చేసే కుట్రలతో నోటిఫికేషన్లలోని నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే ఉద్యోగాలు భర్తీ చేసే ప్రక్రియ నిలిచిపోయి... నిరుద్యోగులు మరింత నష్టపోతారని సీఎం స్పష్టం చేశారు.

నిరుద్యోగుల ఆందోళనల దృష్ట్యా శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి తన నివాసంలో సమావేశం ఏర్పాటు చేశారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, సామ రామ్మోహన్‌రెడ్డి, పవన్ మల్లాది, ప్రొఫెసర్ రియాజ్, టీచర్ల జేఏసీ హర్షవర్ధన్‌రెడ్డి, ఓయూ విద్యార్థి నాయకులు చనగాని దయాకర్, మానవతారాయ్, బాల లక్ష్మి, చారకొండ వెంకటేష్, కాల్వ సుజాత తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. దాదాపు మూడు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో నిరుద్యోగులకు సంబంధించిన డిమాండ్లు, జరుగుతున్న ఆందోళనలను గురించి సీఎం అడిగి తెలుసుకున్నారు. వెంటనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడారు. నిరుద్యోగులు లేవనెత్తిన డిమాండ్లను పరిష్కరించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలపై చర్చించారు.

గ్రూప్ 1 పరీక్షకు ఒక్కో పోస్టుకు 1: 50 నిష్పత్తి చొప్పున కాకుండా 1: 100 చొప్పున మెయిన్స్‌కు ఎంపిక చేయాలనే డిమాండ్ పై ఈ సందర్భంగా సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత ప్రభుత్వం 2022లో వేసిన గ్రూప్ 1 పరీక్ష పేపర్ల లీకేజీ, తప్పుడు నిర్ణయాల కారణంగా రెండు సార్లు వాయిదా పడిందని, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రాగానే సుప్రీంకోర్టులో ఉన్న ఈ పిటిషన్ వెనక్కి తీసుకుందని అధికారులు సీఎంకు వివరించారు. పాత నోటిఫికేషన్‌ను రద్దు చేసి అదనంగా మరిన్ని పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసిందని చెప్పారు. పన్నెండేండ్ల తర్వాత చేపట్టిన గ్రూప్ 1 పరీక్షకు నాలుగు లక్షల మంది అభ్యర్థులు పోటీ పడ్డారు.. ఇటీవలే ప్రిలిమినరీ పరీక్షను టీజీపీఎస్సీ పకడ్బందీగా నిర్వహించిందని చెప్పారు. నోటిఫికేషన్ ప్రకారం ప్రిలిమ్స్‌లో మెరిట్ ఆధారంగా ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున మెయిన్స్ కు ఎంపిక జరుగుతుందని వివరించారు. ఇప్పుడు 100 మందిని ఎంపిక చేసేలా నిబంధనలను సవరిస్తే కోర్టులు జోక్యం చేసుకునే ప్రమాదముందని, అదే జరిగితే మొత్తం నోటిఫికేషన్ మళ్లీ నిలిచిపోతుందని అధికారులు వివరించారు. నోటిఫికేషన్‌లో ఉన్న నిబంధనలను మార్చితే న్యాయపరంగా చెల్లుబాటు కాదని సీఎంకు వివరించారు. గ్రూప్ 1 పరీక్ష రెండోసారి రద్దయినప్పుడు హైకోర్టు చేసిన వ్యాఖ్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అప్పటి నోటిఫికేషన్‌లో ఉన్న బయో మెట్రిక్ పద్ధతిని ఎందుకు పాటించ లేదనే ఏకైక కారణంతో రాష్ట్ర హైకోర్టు పరీక్షను రద్దు చేసిందని గుర్తు చేశారు. 1999లో యూపీఎస్సీ వర్సెస్ గౌరవ్ ద్వివేది కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉదాహరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న దానికంటే ఎక్కువ మందికి అవకాశమిస్తే.. ముందుగా ఉన్నవాళ్లకు అన్యాయం జరిగినట్లే అని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు.

గ్రూప్ 2, గ్రూప్ 3 పోస్టుల పెంపు మీద కూడా చర్చ జరిగింది. పరీక్షల ప్రక్రియ కొనసాగుతున్న సమయంలో పోస్టులు పెంచటం కూడా నోటిఫికేషన్ ను ఉల్లంఘించినట్లే అవుతుందని, అప్పుడు కూడా కోర్టులు జోక్యం చేసుకునే పరిస్థితి ఉంటుందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గ్రూప్ 1 కు కొత్త నోటిఫికేషన్ ఇచ్చినందున పోస్టుల సంఖ్య పెంచటం సాధ్యమైందని... గ్రూప్ 2, గ్రూప్ 3 నోటిఫికేషన్లకు అలాంటి వెసులుబాటు లేదని చెప్పారు. గ్రూప్ 2, డీఎస్సీ పరీక్షలు ఒకదాని వెంటే ఒకటి ఉండటంతో అభ్యర్థులు నష్టపోతున్నారని విద్యార్థి సంఘం నాయకులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. జులై 17నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు డీఎస్సీ పరీక్షలు ఉన్నాయని, ఆ వెంటనే 7, 8 తేదీల్లో గ్రూప్ 2 ఉండటంతో ప్రిపరేషన్‌ను ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పరీక్షల తేదీల విషయంలో టీజీపీఎస్సీ, విద్యాశాఖతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని సీఎం వారికి హామీ ఇచ్చారు.

## ఆర్థికంగా ఆదుకోండి

చంద్రశేఖర్, ఎన్డీయే ఎంపీలు ఉన్నారు. తొలుత నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యంను సీఎం కలిశారు. మరికొందరు కేంద్ర మంత్రులతోనూ చంద్రబాబు భేటీ కానున్నారు. కేంద్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం మధ్యాహ్నం మంత్రి రామ్‌దాస్ అథవాలే, వేదంతా ఛైర్మన్ అనిల్ అగర్వాల్, ఎన్టీపీసీ సీఎండీ గుర్దీప్ సింగ్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సంతోష్ యావద్‌లతో మధ్యాహ్నం భేటీ అవుతారు. అనంతరం సాయంత్రం మీడియా సమావేశంలో ఢిల్లీ పర్యటన గురించి వివరిస్తారు. అనంతరం ఢిల్లీ నుంచి ఏపీకి బయలుదేరుతారుఢిల్లీ పర్యటనలో భాగంగా తొలి రోజు ప్రధానితో భేటీ అయిన సీఎం చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఆయనకు వివరించారు. విభజన హామీల అమలుతో పాటు పోలవరం నిర్మాణం, మౌలిక వసతుల కల్పన, ప్రాజెక్టుల మంజూరుపై చర్చించారు. అలాగే, కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి నిధుల కేటాయింపు, పారిశ్రామిక రంగాలకు రాయితీ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఈ నెల 6న (శనివారం) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కానున్న క్రమంలో ఇరు రాష్ట్రాల మధ్య విభజన సమస్యలు పరిష్కారంపై సైతం వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అంతకు ముందు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో సమావేశమైన సీఎం వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగరియాను కలిసి రాష్ట్రానికి సంబంధించి ఆర్థిక మద్దతు కోసం వినతులందించారు. ఏపీకి రావాల్సిన పెండింగ్ నిధులు, విభజనం చట్టం అమలుపై చర్చించారు. అలాగే, గ్రేహౌండ్స్ ట్రైనింగ్ సెంటర్ వ్యయం రూ.385 కోట్లు, నిర్వహణ వ్యయం రూ.27.54 కోట్లు విడుదల చేయాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. ఏపీకి ఐపీఎస్ అధికారుల సంఖ్య 117కు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఈ సంఖ్య 79గా ఉంది.

## పీఎం కిసాన్ యోజన @8 వేలు

సీతారామన్ వ్యవసాయ రంగ నిపుణులతో సమావేశమయ్యారు. ఈ బడ్జెట్‌లో పీఎం-కిసాన్ కింద అందించే ఆర్థికసాయాన్ని రూ.6 వేల నుంచి రూ.8 వేలకు పెంచాలని నిపుణులు సూచించారు. అదే విధంగా వ్యవసాయ పరిశోధనలకు అదనపు నిధులు, డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా నేరుగా రైతులకు అన్ని రాయితీలు ఇవ్వాలని కూడా ప్రతిపాదించారు. పీఎం కిసాన్ సమ్మాన్ పథకం ద్వారా ప్రస్తుతం దేశ వ్యాప్తంగా 11 కోట్ల మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. వీరికి ఏడాదికి మూడు విడతల్లో రూ.2 వేల చొప్పున మొత్తం రూ.6 వేలు నేరుగా ఖాతాల్లో జమ చేస్తోంది. 2019 నుంచి ఇప్పటి వరకు రైతులకు రూ.3.24 లక్షల కోట్లు చెల్లించారు. మోదీ మూడోసారి ప్రధాని అయ్యాక పిఎం కిసాన్ నిధి ఫైల్‌పైనే తొలి సంతకం చేవారు. 17వ విడత నిధులు విడుదల చేశారు. ఈ విడతలో 9.3 కోట్ల మంది రైతులకు దాదాపు రూ.20 వేల కోట్లు పంపిణీ చేశారుఇదిలా ఉంటే.. కేంద్రం ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో 2024-25లో వ్యవసాయానికి రూ.1.27 లక్షల కోట్లు కేటాయించింది. ఈనెల 23 లేదా 24న పూర్తి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకే కేంద్రం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో ఈ బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి అదనపు కేటాయింపులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మోదీ ఇప్పటికే రైతులకు అధిక ప్రాధాన్యం ఇస్తామని ప్రకటించారు. ఆమేరకు వ్యవసాయరంగానికి బడ్జెట్‌లో ఎక్కువ ప్రాధాన్యం దక్కుతుందని తెలుస్తోంది.

# మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

✍ జయభేరి, ఘట్కేసర్ :




పోచారం మున్సిపల్ కార్యలయంలో చైర్మెన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షన శుక్రవారం జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశంలో ముఖ్య అతిదిగా పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ఎలాంటి ప్రజా సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

గ్రామాల్లో వార్డుమెంబర్లు, సర్పంచ్లు.. మున్సిపాలిటీలలో కౌన్సిలర్లకు సమస్యల మీద ఎక్కువ అవగాహన ఉంటుంది. ప్రజలతో ఎక్కువ బంధం వీరికే ఉంటుంది. ప్రజాప్రతినిధులే సుప్రీం. సమస్యలు తీర్చే బాధ్యత వీరి మీదనే ఉంటుంది. ఆరు నెలల పాటు అందరూ పని చేయండి. నేను కూడా మీతో పాటుగా కలిసి క్షేత్రస్థాయిలో పనిచేస్తాను. ఏ నాయకుడైతే ప్రజల మధ్య ఉంటారో, ఫీల్డ్ లో తిరుగుతారో వారికి సమస్యల మీద ఎక్కువ అవగాహన ఉంటుంది. నేను కూడా అన్ని సమావేశాలకు వస్తాను. పార్లమెంటు సమావేశాల సందర్భంగా ఢిల్లీలో మంత్రులందరూ అందుబాటులో ఉంటారు కాబట్టి మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలో ఉన్న సమస్యలన్నిటిని ఆయా మంత్రులు దృష్టికి తీసుకొని వెళ్లాను.

ట్రాఫిక్ జాముల సమస్యను తీర్చమని నితిన్ గడ్గారిని కోరాను. ఉప్పల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి ఐదు సంవత్సరాలు అవుతుంది ఆ ప్రాంతంలో ఉన్నవారు నరకయాతన చూస్తున్నారు. అందుకే గడ్గరికి ఒక సూచన చేశాను. ఇవన్నీ ప్రీ ఫ్యాబ్రికేషన్ కాబట్టి అన్ని రెడీ అయిన తర్వాత మాత్రమే పనులు మొదలు పెట్టాలని లేదంటే ఇలా ఆలస్యమై ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపాను. పార్లమెంట్ పరిధిలో ఉన్న పరిశ్రమల గురించి చర్చ చేశాను. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిని సాధ్యమైనంత ఎక్కువ నిధులు రాష్ట్రానికి ఇవ్వాలని కోరాను. ఎనిమిదిమంది మంత్రులను కలిశాను. పాలకమండలి సమావేశాలకు అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు తప్పకుండా హాజరై.. చర్చించిన అంశాల పనులు చేపట్టాలి. ప్రజలకు సేవ చేసే అదృష్టం అందరికి రాదు.. వచ్చిన వారు ప్రజల చేత మంచి పేరు తెచ్చుకోవడానికి తపన పడుతుంటారు. దానికి అధికారులు సహకరించాలి. డ్రైనేజీ, మంచినీరు, రోడ్లు, లైట్లు అన్నిచోట్ల ఉండేలా చూడాలి. నాట్ పాసిబుల్ అనేది మన డిక్షనరీలో ఉండకూడదు. జీవోలు దేవుడు ఇవ్వరు అవసరాన్ని బట్టి మనమే ఇచ్చుకోవాలి.

తెలంగాణ గడ్డమీద ఎవరు టెంట్ వేసి పిలిచిన వెళ్లి వారికి మద్దతు తెలిపాను. మున్సిపల్ కార్మికులను కెసిఆర్ తొలగించినప్పుడు ఆర్థిక మంత్రిగా ఉండి కూడా వారి సమ్మెకు వెళ్లి భరోసా ఇచ్చి వచ్చాను. కేసీఆర్ను ఒప్పించి అందరికీ ఉద్యోగాలు ఇప్పించాను. పదవులు అలంకరణ కోసం కాదు ప్రజలకు సేవ చేయడానికి. ఎన్నికలు అయిపోయాయి కాబట్టి రాజకీయాలతో సంబంధం లేకుండా పనిచేద్దాము. కొత్త ఒరవడి కొత్త సాంప్రదాయానికి తెరలేపుదాం. అన్నీ సమావేశాలకు హాజరవుతం. పార్టీలకతీతంగా నాకు మద్దతు తెలిపి గెలిపించిన వారందరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

అనంతరం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎన్ టిపిసి చౌరస్తా వద్ద బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతి పత్రాలను అందించారు. అనంతరం 1కోటి 93 లక్షల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. బిటిరోడ్లు, సీసీ రోడ్లు భూగర్భ డ్రైనేజీ పనులు, పోచారం మున్సిపల్ పారిశుధ్య విభాగం నందు పనిచేసే పరిశుద్ధ కార్మికులకు యూనిఫార్మ్స సబ్బులు ఆయిల్ మొదలగువస్తు సామాగ్రి కొనుగోలు, పారిశుధ్య వస్తువులు కొనుగోలు, పలు అంశాలపై చర్చించడం జరిగిందిఅన్ని వర్డులలో మౌలిక సదుపాయాల పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, కమిషనర్ పస్యవేమన్ రెడ్డి, కౌన్సిలర్లు గొంగల మహేష్, నర్రి ధనలక్ష్మి, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, అకిటి శైలజ, మెట్టు బల్ రెడ్డి, బాలాగోని వెంకటేష్ గౌడ్, నల్ల వెల్లి లక్ష్మి, బెజ్జాంకి హరి ప్రసాద్ రావు, సామల శ్రీలత, అబ్బవతీ సరితా, మోటుపల్లి పోచమ్మ, సూర్వి సుదా లక్ష్మి, బద్దం మమతా, కో ఆప్షన్ సబ్యులు అక్రమ్ ఆలి, శకుంతల, మున్సిపల్ అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయన జగన్ రెడ్డి కాదు.. 11 సీట్లకే పరిమితమైన లెవన్ రెడ్డి

▸▸ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి ఎద్దేవా

అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఐదేళ్లుగా అడ్డగోలుగా దోచుకున్న జగన్మోహన్ రెడ్డి చంద్రబాబుపై విమర్శలు చేయడం సిగ్గుచేటని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఆయన జగన్మోహన్ రెడ్డి కాదని.. 11 సీట్లకే పరిమితమైన లెవన్ (తెలుగులో 11 అర్థం) రెడ్డి అంటూ కొత్త పేరు పెట్టారు.. ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను మొదటి నెల నుంచే చంద్రబాబు అమలు చేస్తున్నారని వెల్లడించారు.. ఈవీఎం లను ధ్వంసం చేసిన క్రిమినల్ ని పరామర్శించేందుకు జగన్మోహన్ రెడ్డి 25 లక్షల రూపాయల ఖర్చు పెట్టుకుని నెల్లూరుకు వచ్చారని విమర్శించారు.. అవినీతిపరుడు, క్రిమినల్ గా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పరామర్శించడానికి ఆయన ఏమన్నా స్వాతంత్ర సమరయోధుడా అంటూ ప్రశ్నించారు.. త్వరలో జగన్మోహన్ రెడ్డి జైలుకెళ్తాడని ముందే గ్రహించి.. నెల్లూరు సెంట్రల్ జైల్లో వసతులు చూసేందుకు జగన్ వచ్చాడంటూ ఆయన ఎద్దేవా చేశారు.. రాష్ట్రాన్ని లెవన్ రెడ్డి సర్వనాశనం చేశాడు అంటూ కోటంరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆర్థిక వ్యవస్థను అస్తవ్యవస్థము చేసాడని మండిపడ్డారు.. జగన్ ఆర్థిక ఉగ్రవాది కాబట్టే.. అయన కళ్ళకి పిన్నెలి రామకృష్ణ రెడ్డి మంచోడుగా కనిపిస్తున్నాడని అన్నారు.. పరిపాలన చేతగాని జగన్.. సమర్థత కల్గిన చంద్రబాబుపై విమర్శలు చెయ్యడం సిగ్గు చేటు అన్నారు.. తనను కారుతో గుద్దించి.. హత్య చెయ్యాలనుక్కునది మీ పార్టీ ఎమ్మెల్యే కాదా అని ప్రశ్నించారు.. జగన్ బతుకు ఏంటో ఎన్నికల్లో తెలిసిపోయిందన్నారు.. టీడీపీ ప్రభుత్వం దృష్టి పెట్టి ఉంటే జగన్ నెల్లూరులో అడుగు పెట్టగలరా అని ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేష్, బాలయ్య బాబులను చూసి జగన్ భయపడి, వణికి పోతున్నాడని ఏద్దేవా చేసారు. జైలు ముందు జగన్ చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘం సుమోటోగా కేసులు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు.

## ప్రత్యేక సలహాదారుడిగా కేశవరావు

పర్యటలో భాగంగా ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అనంతరం సిఎం ఢిల్లీలోని కేకే నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డికి కేశవరావు స్వాగతం పలికి ఇంట్లోకి ఆహ్వానించారు. ఇకపై కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్రానికి ఏది మంచో కేకే నిర్ణయం తీసుకుంటారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చెప్పారు. ఆయన సలహా మేరకు రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణలో ఒక పార్టీ అధికారంలోకి వచ్చాక పదేళ్లు పక్కా ఉంటుందని, రెండోసారి కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. మూసీ అభివృద్ధి, రీజనల్ రింగు రోడ్డుపై దృష్టి పెట్టామని, ఎటువంటి గందరగోళం లేకుండా 11 వేలకుపైగా టీచర్ల బదిలీలు చేశామని అన్నారు.

**కాంగ్రెస్ నా సొంత ఇల్లు : కేకే**

కాంగ్రెస్ తన సొంత ఇల్లు అని, తాను ఆ పార్టీ మనిషిని అని ఈ సందర్భంగా కేకే పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎంపీలతోనే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలోకి వచ్చినందుకు సంతోషంగా ఉందని చెప్పారు. రాష్ట్రంలో పాలన ఇప్పుడు ప్రజస్వామ్యబద్ధంగా ఉందని వ్యాఖ్యానించారు. ఆరు నెలల్లో ఎవరినీ అంచనా వేయలేమని, ఆరు నెలల్లో ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని చూశామని తెలిపారు. ఫ్యామిలీ పబ్లిసిటీ అనేది గత ప్రభుత్వంలో ఉన్న వారు చేశారని విమర్శించారు. నైతిక విలువలతో తాను రాజీనామా చేశానని, ఇదే విషయాన్ని రాజీనామా సమయంలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌ఖు కూడా చెప్పాను అని పేర్కొన్నారు.

## ఆ పది రూపాయలు వద్దంటే మూడేళ్లు జైలుకే !



చిల్లర బదులు చాక్లెట్లు ఇవ్వడం వ్యాపారులకు సర్వసాధారణమైపోయింది. అంతేగాకుండా పది రూపాయల నాణెం చెల్లదంటూ తిరస్కరించడం అలవాటైపోయింది. అయితే, కొనుగోలు దారులు ఇచ్చే ఈ నాణేలను దుకాణదారులు తీసుకోకపోతే, ఫిర్యాదు ఆధారంగా మూడేళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉందని ఆర్బీఐ ప్రకటించింది. ప్రస్తుతం ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం ద్వారా చెల్లింపులు వేగవంతమయ్యాయి. వస్తువుల కొనుగోలు, చెల్లింపుల్లో ఇవి కీలకంగా మారాయి. గతంలో మాదిరిగా కార్డులు, క్యాష్ చెల్లింపులు చాలా వరకు తగ్గిపోయాయి. దీంతో నాణేల మార్పిడి దాదాపు నిలిచిపోయింది. చిల్లర ఇవ్వాల్సి వస్తే చాక్లెట్లు, బిస్కెట్లు బలవంతంగా అంటగడుతున్నారు. దేశీయ కరెన్సీలో గడిచిన దశాబ్దకాలంలో పెను మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక్క రూపాయి నోటు మొదలుకుని 2వేల రూపాయల నోటు వరకూ భారత కరెన్సీ నోట్లు విభిన్న రంగులు, డిజైన్లలో చెలామణీలో ఉన్నాయి. నాణేలు మొదలుకుని నోట్ల వరకు డిజన్లలో తరచూ జరుగుతున్న మార్పులు ప్రజల్లో పలు సందేహాలకు దారి తీస్తున్నాయి. ప్రజల్లో నెలకొన్న అనుమానాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసేందుకు బ్యాంకర్లు, ఆర్బీఐ ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఆర్బీఐ తాజాగా ఓ హెచ్చరికను జారీ చేసింది. అదేమిటో తెలుసా?చిల్లరతో పెద్ద చిక్కే నిరాకరిస్తున్న వ్యాపారులు :ప్రధాని మోదీ తీసుకున్న నోట్ల రద్దు నిర్ణయం దేశ ఆర్థిక వ్యవస్థను ఊగిసలాడించిందనే చెప్పుకోవచ్చు. వెయ్యి రూపాయల నోట్లు రద్దు చేసి కొత్తగా 2వేల నోటును ప్రవేశపెట్టడం తెలిసిందే. ఆ తర్వాత పాతవి రూ.500 నోట్లు సైతం రద్దు చేసి వాటి స్థానంలో కొత్త డిజైన్ తీసుకువచ్చారు. ఇదిలా ఉండగా నాణేల విషయంలోనూ రూ.10, 20 నాణేలు ప్రవేశ పెట్టారు. కాగా, కొన్ని ప్రాంతాల్లో వాటిని తీసుకునేందుకు వ్యాపారులు నిరాకరిస్తున్నారు. దీంతో బ్యాంకుల్లో అవి కొండలా పేరుకుపోతున్నాయి.ఒక దశలో పది రూపాయల నాణేన్ని బ్యాంకర్లు సైతం నిరాకరించే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం 20 రూపాయల నాణెం చెలామణీ పెద్దగా లేకపోగా 10 రూపాయల నాణేన్ని ఎవ్వరూ తీసుకోవడం లేదన్నది కాదనలేని వాస్తవం. హైదరాబాద్ సిటీ బస్సుల్లో కండక్టర్లు తప్ప ఎవ్వరూ వాటిని అనుమతించడం లేదు. కాగా, వాటిని మార్పిడి చేసుకుంటున్న ప్రయాణికులు తిరిగి తీసుకోవడంలో వెనుకాడుతున్న పరిస్థితి. చాలా మంది పేదలు, డిజిటల్ పేమెంట్స్ తెలియని వారు తమ వద్ద నాణేలున్నా చెలామణీలో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పది రూపాయల నాణెం తీసుకోకపోవడంతో చిల్లర కోసం అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆర్బీఐ కీలక ప్రకటన చేసింది. ఈ ప్రకటన కొంతమందికి హెచ్చరిక లాంటిదే అవుతుంది. ప్రభుత్వం ఆమోదించిన నాణేలను తిరస్కరించడం నేరం అవుతుందని స్పష్టం చేసింది. తిరస్కరించడమే గాకుండా అవి చెల్లవంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసినా శిక్ష ఖాయమని చెప్తోంది. 10, 20 రూపాయల నాణేలు చెలామణీలో ఉన్నాయని వాటిని తిరస్కరిస్తే ఫిర్యాదు చేయాలని సూచిస్తోంది. ఎవరైనా నిరాకరిస్తే ఐపీసీ సెక్షన్ 124 ప్రకారం ఫిర్యాదు చేయాలని, విచారణలో ఆ విషయం రుజువైతే మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష ఉంటుందని ఆర్బీఐ స్పష్టం చేసింది..

# 5 లక్షల LOC మంజూరు

- బాధితులకు అండగా.. ఇంటికి వెళ్లి LOC కాపీని అందజేసిన బండారి లక్ష్మారెడ్డి

**జయభేరి, ఉప్పల్ :**



కష్టం వచ్చింది అంటే చాలు నేనున్నా అంటూ భరోసా ఇచ్చే నాయకుడు బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ డివిజన్ సరస్వతి కాలనీ కి చెందిన మల్లేష్ కుమారుడు తనుష్ చెవి కి సంబంధించిన సమస్యతో బాధపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 5 లక్షల LOC నీ మంజూరు చేయిచి వారి ఇంటికి శుక్రవారం వెళ్లి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అందరూ సహకరించాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఆకుల మహేందర్, మేకల మధుసూదన్ రెడ్డి, మేకల మేఘమాల, జెట్టా కిషోర్, సుక్క కిరణ్, నిరంజన్ చారి, శ్రీనివాస్, పంగ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**జయభేరి, ఉప్పల్ :**

అమావాస్య సందర్భగా ఉప్పల్ బాగాయత్ లో గల కాల భైరవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ కాల భైరవ స్వామి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణ శివారులో శుక్రవారం అక్రమముగా తరలిస్తున్న 54 క్వింటల్లా పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు దేవరకొండ డిటిసిఎస్ సివిల్ సప్లై హనుమంతు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పట్టుబడిన వాహనాల యజమానులు అంగోత్ శరవణ్ అంగోత్ తండా నివాసి,రమావత్ రమేష్ పర్శ తండాకు చెందినవారుగా గుర్తించారు. వారి డ్రైవర్ల పై కూడా కేసు నమోదు చేసారని పోలీసులు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని వారిపై కూడా కేసు నమోదు దేవరకొండ సిఐ నరసింహులు వెల్లడించారు.

## ఈ ఏడాది రూ.50 లక్షల విలువైన సేవా కార్యక్రమాలు

- నాగర్ కర్నూల్ జిల్లాలోని మహాత్మా జ్యోతిబా ఫూలే బాలిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ స్కూల్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ హైద్ నార్త్ ఈ ఏడాది రూ.50 లక్షల విలువైన సేవా కార్యక్రమాలను చేపట్టనుంది.
- సేవా కార్యక్రమాలలో తిరిగి ఉపయోగించగల న్యాప్‌కిన్‌ల ప్రచారం, అమ్మాయిలకు ఆత్మరక్షణ పద్ధతులను అందించడం, డైనింగ్ హాల్స్, తరగతి గదులు, డార్మిటరీలు మొదలైన వాటి నిర్మాణం

**జయభేరి, హైదరాబాద్, జూలై 02 :**




ఇటీవల జరిగిన 61వ స్థాపన వేడుకలో సీనియర్ ప్రభుత్వ అధికారి, తెలంగాణ ప్రభుత్వంతో మైన్స్ అండ్ జియాలజీ డైరెక్టర్, బివిఆర్ సుశీల్ కుమార్ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టారు. డాక్టర్ కె. వెంకట మురళి, సెక్రటరీ, నరేష్ సి. రామన్, కోశాధికారి, డైరెక్టర్లుగా ఎ కామేశ్వరరావు, గిరీష్ జోషి, డాక్టర్ జి.ఎం.రావు, పవన్ కుమార్, రఘు చంద్ర, డాక్టర్ ఎ.రామకృష్ణ, జెటి సెక్రటరీ డాక్టర్ శ్రీధర్ బొప్పన, డాక్టర్ S. మణికందన్, క్లబ్ ట్రైనర్‌అ మొదలగు అధికారుల బృందంతో కలిసి అధికారికంగా ప్రమాణం చేశారు.
తమ బోర్డు మీటింగ్‌లో తీర్మానించిన ఏడాది పొడవునా చేపట్ట బోయే కార్యక్రమాలు, కార్యకలాపాల గురించి తెలియజేస్తూ బివిఆర్ సుశీల్ కుమార్, సైకిళ్ల ద్వారా బాలికలకు సాధికారత కల్పించడం, వారి ఆరోగ్యం, పునర్వినియోగ న్యాప్కిన్‌ల ద్వారా విద్య, ఫీజు రీయింబర్స్‌మెంట్, రక్షణ పద్ధతులు, కెరీర్ కౌన్సెలింగ్ సెషన్‌లు, భోజనశాలలు, డార్మెటరీలు, తరగతి గదులు మొదలైనవాటిని నిర్మాణాల ద్వారా ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం అని తెలియజేశారు. ఇవన్నీ నాగర్ కర్నూల్ జిల్లా, ఊర్కొండ పేటలోని మహాత్మా జ్యోతిబా ఫూలే బాలికల రెసిడెన్షియల్ వెల్ఫేర్ స్కూల్‌లో సీఎస్ఆర్ కార్యకలాపాల ద్వారా ₹ 50 లక్షల వ్యయంతో ఈ సంవత్సరంలో చేబట్ట పోతున్నట్లు బివిఆర్ సుశీల్ కుమార్ తెలిపారు. ఇవి కాకుండా 202425 రోటరీ సంవత్సరంలో ఫోకస్ ఏరియాల క్రింద అనేక ప్రాజెక్టులు చేపట్టబడతాయి అని తెలిపారు.



## పూరి జగన్నాథ రథయాత్ర బైక్ ర్యాలీ నిర్వహించాలి

**జయభేరి, దేవరకొండ :**

అయ్యప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పూరి జగన్నాథ రథయాత్ర కమిటీ కో చైర్మన్ చిలువేరు చంద్రమౌళి మాట్లాడుతూ ఈనెల 10 వ తేదీన పూరి జగన్నాథ రథయాత్ర విజయవంతం కొరకు ఈనెల 7వ తారీఖు ఆదివారం సాయంత్రం 4 గంటలకు అయ్యప్ప స్వామి దేవాలయం నుండి బైకు ర్యాలీ పూరి జగన్నాథ్ రథయాత్ర విజయవంతంగా నిర్వహించాలని కోరనైనది కావున హిందూ బంధువులు రథయాత్ర కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో రథయాత్ర కమిటీ ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేష్ యాదవ్, కోశాధికారి పెండ్కర్ నాగేశ్వరరావు, సంస్కృతిక కార్యదర్శి నీల సంజీవ్ కుమార్, మహిళా కమిటీ చైర్మన్ చెరుపల్లి జయలక్ష్మి, కో చైర్మన్ గోవింద్ శైలజ, కార్యదర్శి మోర శ్రీదేవి, కోశాధికారి బెలిదే మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ దేవరకొండ డిపో సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి కె ఎస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బాసాని వెంకటయ్య, జిల్లా అడ్వైజర్ మొయినుద్దీన్ హాజరై మాట్లాడుతూ..ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు నిర్వహించిందని భవిష్యత్తులో కార్మికుల సమస్యల పరిష్కారమే ఎజెండగా పనిచేస్తుందని వారు అన్నారు అనంతరం దేవరకొండ డిపో ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. నూతన డిపో కార్యదర్శిగా బి యాదయ్య, డిపో అధ్యక్షులు డి యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ వి. జె రెడ్డి, సహాయ కార్యదర్శి లక్ష్మయ్య, ప్రచార కార్యదర్శి ఎండి జానీ పాషా తదితరులను ఎన్నుకున్నారు.

## ప్రజలకు మెరుగైన విద్యుత్ అందించాలి

**జయభేరి, బాపట్ల:**



రానున్న రోజులలో నియోజకవర్గంలోని ప్రజలకు అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేసే విధంగా విద్యుత్ శాఖ అధికారులు కృషి చేయాలని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. శుక్రవారం చీరాల బాపట్ల రహదరిలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవల అందించాలని, అనివార్య కారణాల రీత్యా విద్యుత్ సరఫరా నిలిచిపోయిన సమయంలో సిబ్బంది తక్షణమే స్పందించి మరమ్మత్తులు చేసి విద్యుత్ అందించే విధంగా పనిచేయాలన్నారు. విద్యుత్ మొండి బకాయిలను వసూలు చేసి ఆదాయం పెంచాలని,నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులు శాఖపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఇప్పటికే పట్టణ ప్రాంతంలో పురపాలక సంఘం ద్వారా అందించే మంచినీటి కోసం అరగంటసేపు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని భవిష్యత్తులో అటువంటి సమస్య లేకుండా తాను పరిష్కారం చేస్తానని వివరించారు. ఎక్కడ కూడా విద్యుత్ చోర్యం లాంటివి జరగకుండా చూసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ వాడుకునే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. మీటర్లు ఇచ్చే విషయంలో గృహాల యజమానులను ఎవరిని ఇబ్బంది పెట్టొద్దని ఎవరినైనా ఇబ్బంది పెట్టారని నా దృష్టికి వస్తే సహించేది లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ మహిళా ప్రయాణికులకు బహుమతులు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ఆర్టీసీ ఆధ్వర్యంలో డీలక్స్ బస్సులో ప్రయాణించి "లక్కీ డ్రా" లో గెలుపొందిన ముగ్గురు మహిళా ప్రయాణికులకు శుక్రవారం స్థానిక బస్ స్టేషన్ లో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు బహుమతులను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేవరకొండ, హైదరాబాద్, మాచర్ల రూట్లలో నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో మహిళా ప్రయాణికులు తమ ప్రయాణం పూర్తయిన తర్వాత బస్సులో ఏర్పాటు చేసిన గిఫ్ట్ బాక్స్ లో టికెట్ వెనకాల పేరు, ఊరు, ఫోన్ నెంబర్ రాసి వేయాలని సూచించారని,ప్రతి నెల 15 రోజులకు ఒకసారి డ్రా తీసి మూడు రూట్లకు ముగ్గురు మహిళా ప్రయాణికులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. దేవరకొండలోని విశ్వేశ్వర క్లాత్ షోరూం వారి సహకారంతో ఈ బహుమతులను అందజేసినట్లు తెలిపారు. డిపో పరిధిలోని మహిళా ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వేశ్వర క్లాత్ షోరూం ఓనర్ నేలంటి సోమేశ్వర్, టి.ఐ వాహిద్, బహుమతులు గెలుపొందిన జానకమ్మ, రజియా బేగం, ఆర్షియా బేగం, ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి మా సహాయ ఎప్పుడూ ఉంటాయి

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్



**జయభేరి, మేడిపల్లి :**

అనఘాపురి కాలనీ అభివృద్ధిలో మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కిషోర్ గౌడ్ అన్నారు. శుక్రవారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ అనఘాపురి కాలనీలో జరిగిన సమావేశానికి కాలనీవాసుల ఆహ్వానం మేరకు మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, పార్కుల అభివృద్ధి పూర్తి చేశామని, రానున్న రోజుల్లో డివిజన్ ను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం కాలనీలో పెండింగ్ లో ఉన్న అండర్ గ్రౌండ్, సీసీ రోడ్ల నిర్మాణం, సీసీ కెమెరాల ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మాణంపై సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీవాసులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దాచేపల్లి నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టర్ జె వెంకట మురళి ఐఎఎస్

**జయభేరి, బాపట్ల :**



బాపట్ల జిల్లా నూతన కలెక్టర్‌గా జె వెంకట మురళి ఐ.ఎ.ఎస్, బాధ్యతలు స్వీకరిచ్చిన సందర్భంగా శుక్రవారం నాడు యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర నాయకులు తిరువీధుల శంకర్ ప్రసాద్ అడ్వకేట్ & నోటరీ ఆధ్వర్యంలో కలిసి మర్యాద పూర్వకముగా కలసి శాలువా, పుష్ప గుచ్చాంతో గుచ్ఛంతో సన్మానించిన పఠాన్ రాజేష్, బోగిరి రామారావు తదితరులు అభినందనలు తెలపడం జరిగినది. ఈ సందర్భంగా తిరువీధుల శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఈ రాష్ట్రంలో 10 లక్షల జనాభా కలిగిన ప్లైన్ ఏరియా ట్రైబల్ కమ్యూనిటీకి చెందిన వీరికి ఇంకా ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు, ఓట్లు కూడా లేవని, గవర్నమెంట్ పథకాలు సరిగా అందడం లేదని ఆయన అన్నారు. అదే విధంగా మా యానాది ప్రజల అభివృద్ధికి, బాపట్ల జిల్లాలో 50సెంట్ల స్థలం కేటాయించాలని, గిరిజన మంత్రి గుమ్మడి సంధ్య రాణిని కలసి యానాది భవనం బాపట్లలో ఏర్పాటుకు నిధులను కేటాయించాలని అడుగుగా, బాపట్ల యానాది భవనం ఏర్పాటుకు, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుండి ఇప్పిస్తామని చెప్పినారు. యానాది ప్రజల డెవలప్ మెంట్ కోరకు స్థలం కేటాయిచాలని అయనను కోరడం జరిగినది.

## జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం 15600 ఇవ్వాలి



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సూపర్డెంట్ డాక్టర్ రాములు నాయక్ కు శుక్రవారం కి సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ నెల 15/7/2024 నుంచి కనీస వేతనం 15,600 అమలు చేయనిచో సమ్మెలోకి వెళ్తారని అన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులను మోసం చేస్తున్నారని జీవో నెంబర్ 60 ప్రకారం నెలకు 15 వేల 600 ఇవ్వాలని కమిషనర్ జీవో అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. పిఎఫ్ కటింగ్ యజమాన్యం కార్మికులు కు 3600 పీఎఫ్ ఫోను మిగత 12వేల రూపాయలు ఇవ్వాలని, రాష్ట్రంలోని కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మిట్ చేసి వారికి కనీసం నెలకు 30000 జీతం ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డివిజన్ కోశాధికారి జూలూరి వెంకట రాములు, కార్మిక నాయకులు అంకురి రామేశ్వరమ్మ, వనజ, రాణి, భద్రమ్మ,తారమ్మ, రాణి, అలివేలు, జానకి, లింగమ్మ, శాంతి, పద్మ, ప్రణయ్, శారద, వెంకటయ్య, సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవలో అంతా దోపిడీయే

**హైదరాబాద్, జూలై 5:**

అక్కడ ఎడాపెడా కులం, ఆదాయ సర్టిఫికెట్లు బహిరంగంగా దొరుకుతాయి. లంచం ఇస్తే చాలు కులం మారిపోతుంది. ముడుపులు చెల్లిస్తే చాలు ఆదాయం తగ్గించి సర్టిఫికెట్లు ఇచ్చేస్తారు. సాంకేతిక పరిజ్ఞానం ఎక్కువైపోయి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతూ అక్రమార్జనకు పాల్పడుతున్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల ఎమ్మార్వో ఆఫీసు అక్రమార్కులకు కేరాఫ్ అడ్రస్ గా మారింది. రాంగ్ రూట్ లో సర్టిఫికెట్లు క్రియేట్ చేస్తూ భారీ స్కామ్ కు పాల్పడ్డారు. ఎవరికీ అనుమానం రాకుండా ఎస్ టీ పీ ఆపరేటర్2 పేరుతో లాగిన్ అయి మూడు వేర్వేరు ఫోన్ నెంబర్లతో భారీ ఎత్తున అక్రమార్జనకు పాల్పడ్డారు. ఎమ్మార్వో లాగిన్ ఐడీ నుంచి ఆయన సంతకాల వరకూ ఈ టెక్నాలజీని విచ్చలవిడిగా వాడుకున్నారు.ఇప్పటిదాకా సుమారు వెయ్యికి పైగా స్థానికేతరులకు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు జారీ చేశారని సమాచారం. . ఫీజ్ రియంబర్స్మెంట్ , స్కాలర్ షిప్, ప్రభుత్వ పథకాలకు అడ్డదారిలో సర్టిఫికేట్లు మంజూరు చేయడమే వీరి ప్రత్యేకత. కొంతమంది నిందితులు ఓ గ్యాంగ్ గా ఏర్పడి హైదరాబాద్ లోని పలు మీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేయిస్తూ అక్రమార్జనలకు పాల్పడుతున్నారు. అర్జీదారులు లేకుండానే సర్టిఫికెట్లు విడుదల చేయడం..సంబంధిత సర్టిఫికెట్లను సీక్రెట్ గా ఇంటికే పంపించడం వంటి వ్యవహారాలు చేస్తున్నారు. ఇందుకు గాను దరఖాస్తుదారులనుంచి అడ్డగోలుగా దండుకున్నారు. సదరు ఈ గ్యాంగ్ కొంత మంది బ్రోకర్లను మీ సేవా సెంటర్ల వద్ద కాపుగాయించి సర్టిఫికెట్లు కావలసిన వారికి ఒక్కో దానికి ఇంత చొప్పున వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో సర్టిఫికెట్ వాల్యూను బట్టి రూ.50 వేల నుంచి 5 లక్షల దాకా వసూళ్లకు పాల్పడినట్లు తెలిసంది.అయితే ఈ వ్యవహారం అంతా వీఆర్ఏ, డీటీ, ఆర్ ఐ వంటి అధికారుల ప్రమేయం లేకుండానే గుట్టచప్పుడు కాకుండా నడిపిస్తున్నారు. రెండేళ్లుగా ఈ వ్యవహారాన్ని ఇష్టారాజ్యంగా నడిపిస్తున్నా పట్టించుకున్న నాధుడే లేడు. ఇప్పటిదాకా వెయ్యికి పైగా సర్టిఫికెట్లు జారీ చేసి భారీగా సొమ్ములు అందిపుచ్చుకున్నట్లు తెలిసింది. ఇక తహశీల్దార్ కు సంబంధించి డిజిటల్ కీ సంతకంతో వందల సంఖ్యలో అనునిత్యం సర్టిఫికెట్లు క్రియేట్ చేస్తూ అందినకాడికి సొమ్ము చేసుకున్నారు.రంగారెడ్డి జిల్లా మైనార్టీ కార్యాలయం నుంచి మండల కార్యాలయానికి ఈ అక్రమాలపై ఆకాశ రామన్న ఉత్తరం రావడంతో స్వయంగా అధికారులు రంగంలోకి దిగారు. భారీ స్కామ్ నిజమేనని గుర్తించారు. దీనితో నిందితుల గుట్టు రట్టయింది. తీగలాగితే డొంక కదిలిన చందంగా రెండేళ్లుగా అడ్డూ అదుపూ లేకుండా నిందితులు జరిపిన స్కామ్ వ్యవహారాలు ఒక్కొక్కటిగా బయటకొస్తున్నాయి. అయితే ఈ నిందితుల వద్దకు వచ్చిన వారంతా ఇతర ప్రాంతాలకు చెందిన వారు కావడం గమనార్హం. మీ సేవా కేంద్రాలలో కుప్పలుగా అప్లికేషన్లు పడివుండటంతో పరిశీలనకు వచ్చిన ఎమ్మార్వో కార్యాలయ అధికారులు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. తమ ప్రమేయం లేకుండానే ఇవన్నీ జరుగుతున్నాయా అని ఉలిక్కిపడ్డ అధికారులు జరిగిన భారీ స్కామ్ పై మంచాల పరిధిలోని పోలీస్ స్టేషన్లో రంగారెడ్డి ఎమ్మార్వో ఫిర్యాదు చేశారు. ఈ భారీ స్కామ్ కు పాల్పడ్డ కంప్యూటర్ ఆపరేటర్ ఓ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి సాయంతో ఈ అక్రమాలకు పాల్పడ్డాడని తేలడంతో వారిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. వారిద్దరిపై 420, 409 సెక్షన్ల కింద కేసులు నమోదుచేశారు పోలీసులు. కాగా వీరి వెనక ఇంకా ఎవరెవరు ఉన్నారో? వారి పాత్ర ఏమిటో కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. కాగా నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. అధికారులు మాత్రం ఈ విషయం బయటకు తెలిస్తే తమ ఉద్యోగాలు ఎక్కడ పోతాయో అని భయపడుతున్నట్లు తెలుస్తోంది.రంగారెడ్డి ఎమ్మార్వో పరిధిలోని మీ సేవలో జరిగిన అక్రమాలు మాదిరిగా రాష్ట్రంలో ఇంకా ఎక్కడెక్కడ మీ సేవా సెంటర్లలో ఇలాంటివి జరుగుతున్నాయో అని ఎంక్వైరీ చేస్తున్నారు. లోతుగా వెళితే మరిన్ని మీ సేవ అక్రమాలు బయటకొచ్చే అవకాశం ఉంది.

# 3 ఎకరాల్లో పవన్ ఇల్లు



**కాకినాడ, జూలై 5:**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో సొంతంగా ఇల్లు కట్టేందుకు సన్నాహాలు ప్రారంభించారు. స్థానికంగా స్థలం కూడా కొనుగోలు చేశారు. బుధవారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తయింది.పిఠాపురం మండలంలోని భోగాపురం, ఇల్లింద్రాడ రెవిన్యూ పరిధిలో 1.44 ఎకరాలు, మరో బిట్ లో 2.08 ఎకరాలు తీసుకున్నారు. ఆ భూమికి సంబంధించి రిజిస్ట్రేషన్ పూర్తయింది. పవన్ పేరిట కొనుగోలు చేశారు.పవన్ పిఠాపురం నుంచి పోటీ చేస్తానని ప్రకటించినప్పుడు నాన్ లోకల్ గా ముద్ర వేసేందుకు ప్రయత్నించిన సంగతి తెలిసిందే. అప్పట్లో వైసీపీ నేతలు పవన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎక్కడో సినిమాలు చేసుకునే పవన్ ను గెలిపిస్తారా? స్థానికంగా ఉండే వంగా గీతను గెలిపిస్తారా? అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ పిఠాపురం నియోజకవర్గ ప్రజలు మాత్రం ఆ ప్రచారాన్ని నమ్మలేదు. పవన్ ను తమ మనిషిగా భావించి ఆదరించారు. ఎన్నికల్లో ఓటు వేశారు. 70 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారు. పవన్ సైతం కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం తో పాటు నాలుగు కీలక మంత్రిత్వ శాఖలను సొంతం చేసుకున్నారు. పదవి బాధ్యతలు చేపట్టిన తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో అడుగు పెట్టిన పవన్ మూడు రోజులపాటు క్షణం తీరిక లేకుండా గడిపారు.అందులో భాగంగానేఇంటి స్థలాన్ని కొనుగోలు చేసి.. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తుండడం విశేషం.పవన్ కొనుగోలు చేసిన ప్రాంతంలో ఎకరం స్థలం మార్కెట్ విలువ 15 లక్షల నుంచి 16 లక్షలు ఉంటుందని చర్చ జరుగుతోంది. అయితే దీనితోపాటు జనసేన నేతలు మరో 10 ఎకరాల తోటలు కొనేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. రెండు ఎకరాల స్థలంలో క్యాంప్ ఆఫీస్, మిగిలిన స్థలంలో ఇల్లు కట్టుకోవాలని పవన్ భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు పిఠాపురంలో పర్యటిస్తున్న పవన్ తన ఇంటి నిర్మాణం పై కీలక వ్యాఖ్యలు చేశారు. తాను పిఠాపురంలో ఉండనని.. హైదరాబాదులో ఉంటానని వైసీపీ నేతలు విమర్శించారని.. కానీ పిఠాపురంలో మూడున్నర ఎకరాలు కొని ఈరోజే రిజిస్ట్రేషన్ చేయించినట్లు పవన్ ప్రకటించడం విశేషం. నియోజకవర్గ ప్రజలు పిఠాపురం ఎమ్మెల్యే తాలుకానేనని.. కానీ తనకు చెడ్డ పేరు తీసుకురావద్దని కోరారు పవన్ కళ్యాణ్. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటానని పవన్ ప్రమాణం చేయడం విశేషం.

# ఆషాడ మాసంలో దైవానుగ్రహం



**గౌరీదేవి బాల్యంలో స్నేహితులతో వనంలో ఆటలాడుతున్నప్పుడు రజస్వల అవుతుంది ఆ రక్తపు బిందువు నేల మీద పడి ఒక చెట్టు మొలుస్తుంది వెంటనే పర్వత రాజుకు చెప్పగా సతీసమేతంగా వచ్చి చూడగా చెట్టు పెద్దదై నేను సాక్షాత్తు పార్వతీదేవిని గౌరీ ఋతురాంశంతో జన్మించాను. గౌరీ ఆ చెట్టు ఆకులు కోయగా చేతులు ఎర్రబడతాయి నాకు ఎటువంటి బాధ లేదు పైగా అందంగా అలంకారంగా ఉందని చెబుతుంది. స్త్రీకి సౌభాగ్యానికి చిహ్నంగా ఉంటుందని రాజస్వాల సమయాన ఉద్భవించిన ఈ చెట్టు గర్భాసయ్య దోషాలు తొలగిస్తుందని పర్వత రాజు వరం ఇస్తాడు.మానవులకు భూలోకంలో ప్రసిద్ధి చెందింది గోరింటాకు గౌరీ ఇంట ఆకు కనుక గోరింటాకు అని పేరు ఉందని పురాణాలు తెలియజేస్తున్నాయి.**

తొమ్మిది వేల సంవత్సరాల నుంచి గోరింటాకు భూమిపై ఉందని పరిశోధనలో తేలింది. ఈ గోరింటాకు వైద్యానికి ఆయుర్వేదంలో ఉపయోగిస్తారు పరిశోధనల ప్రకారం వ్యవసాయానికి క్రిమి కీటకాలను నాశనం చేయడానికి ఉపయోగపడుతుందని నిర్ధారించారు! గోరింటాకులో మరెన్నో రసాయనాలు ఉన్నాయని ధ్రువీకరించారు. గోరింటాకు ఆచార వ్యవహారాల్లో కూడి ఉందని ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని తెలియజేశారు.సంవత్సరం అంతా పండే ఆకు గోరింటాకు శరీరతత్వాన్ని అనుసరించి అనేక రకాలుగా పండుతుంది. మన శరీరంలో వేడి తత్వాన్ని తొలగించి అలంకార సౌభాగ్యంగా ఉంటుంది గోరింటాకు. రాముడు పట్టాభిషేకం తర్వాత వనవాసంలో తన కష్టాలను సీత గోరింటాకు చెప్పుకొని ప్రశాంతంగా ఉందని.. రాముడికి చెప్పగా రాముడు గోరింటాకు చెట్టు ఎవరింట్లో ఉంటుందో అక్కడ కష్టాలు ఉండవని వరం ఇస్తాడు..! కనుకనే ప్రతి ఇంట్లో గోరింటాకు చెట్టు పెంచడం ఆనవాయితీగా వస్తుంది. గోరింటాకు చెట్టుని ఇంటి ఆరుబయట పెంచాలని పురాణాలు తెలియజేస్తున్నాయి. గోరింటాకు ఎర్రగా పడటం వల్ల జీవితం పండుతుందని శుక్రవారం మంగళవారం గోరింటాకు నీ కోయరాదని శాస్త్రాలు చెప్తున్నాయి.. చంద్రుడు పూర్వాషాడ ఉత్తరాషాడ మధ్య ఉన్న మాసాన్నే ఆషాడం అంటారు. ఆషాడమాసంలో సూర్యుడు దక్షిణానంలో ప్రవేశిస్తాడు. ఆషాడంలో చతుర్మాస మాసం ప్రారంభం. ఈ ఆషాడ మాసంలో వ్యాస మహర్షి ఉద్భవించాడు వ్యాస పౌర్ణమి వస్తుంది. ఆషాడ మాసంలో బోనాల పండుగ అమ్మవారుకు ప్రత్యేకం. పూరి జగన్నాథ రథయాత్ర ఆషాడ మాసంలో జరుగుతుంధి. ఈ ఆషాడ మాసంతో సుబ్రహ్మణ్య షష్టి వస్తుంది. ఈ ఆషాడం ఈ దక్షిణ్యాన మాసంలో పండుగలకు విశిష్టత విశేషాలు ఉన్నాయి. వర్ష ఋతువు కాలం కనుక ఈ ఆషాడంలో పొలాలు పండించుకుంటారు. ఆషాడంలో మొదటి సంతానం కలగకూడదని పెళ్లయిన నూతన వధూవరుని దూరంగా ఉంచటం ఈ ఆషాడం ప్రత్యేకం. ఆషాడం శూన్య మాసం ఉన్న కాలం కనుకనే ఆషాడ మాసంలో భార్య భర్త కలిసి ఉండకూడదు ఒకవేళ కలిసి ఉంటే దుష్టబుద్ధి ఉన్న పిల్లలు పుడతారని పురాణాలు తెలియజేస్తున్నాయి.. ద్రౌపదీ ధర్మరాజు ఏకాంతంగా ఉన్నప్పుడు అటువైపు వెళ్లిన కుక్క చూసి అరుస్తుంది. అప్పుడు కోపంతో ద్రౌపది మా ఏకాంతాన్ని భంగం చేసిన మీరు బహిరంగంగా ఏకాంతం లేకుండా సంసారం చేస్తారని సపిస్తుంది. ఈ ఆషాడ మాసంలో శునకాలు ఏకమవుతాయి.. మంచి పిల్లలు పుట్టాలంటే భార్యాభర్త ఏకం అవ్వకూడదు ఆషాడ మాసంలో పెళ్లయిన కొత్త జంటను ఈ మాసంలో పుట్టింటికి మెట్టింటికి వ్యవధి ఉండటం మంచిది అంటూ పురోహితులు తెలియజేస్తారు. ఆషాడశుద్ధ విదియ నాడు రథాలను అధిరోహించారు పూరి జగన్నాథ అనుగ్రహం ఉంటుంది. ఈ ఆషాడ మాసంలో గోరింటాకు విశిష్టత ఉందని శాస్త్రాన్ని తెలియజేస్తున్నాయి. పుండరీపురం దేవాలయంలో ఆషాడశుద్ధ ఏకాదశి నాడు ఉత్సవాలు జరుగుతాయి. పాండురంగడు భక్తులకు దర్శనమిస్తారు. ఈ ఆషాడం పూర్తయ్యేలోపు ఒక్కసారైనా స్త్రీలు అరిచేతులకు గోరింటాకు పెట్టుకోవాలని వచ్చే శ్రావణమాసంలో శుభకార్యాలుకు కన్నెపిల్లలు గోరింటాకు పెట్టుకుంటే మంచి వరుడు వస్తాడని నరగోష తొలగుతుందని శుభం చేకూరుతుందని పండితులు తెలియజేస్తారు. ఈ ఆషాడంలో గోరింటాకు ప్రముఖ పాత్ర పోషిస్తుంది. తమ్ముడు ఉంటే చిటికెన గోరికి పెట్టుకోకూడదు అన్నయ్య ఉంటే చూపుడువేలు గోరికి పెట్టుకోకూడదు గోరింటాకు! ఎందుకంటే వారి ఆయుష్య తగ్గింది అని పెద్దల మాట.. శిరోజాలు కుదుళ్ళు బలంగా ఆరోగ్యంగా ఉండటానికి గోరింటాకు ఎంతో ప్రత్యేకం. అని శాస్త్రవేత్తలు తెలియజేశారు.. అందానికి ఆరోగ్యానికి మగువల సౌభాగ్యానికి పెట్టిన పేరు గోరింటాకు ఆషాడమాసంలో శుద్ధ తొలి ఏకాదశి దీనినే సయనా ఏకాదశి అంటారు. ఈ వేళ నుంచి కార్తీక శుద్ధ తొలి ఏకాదశి వరకు గోవును పూజిస్తే విష్ణు సానిహిత్యాన్ని పొందుతారని పురాణ కాలం నుంచే ఆషాడ మాసానికి విశిష్టత ప్రత్యేకతలు పొంచి ఉన్నాయి.. శ్రీ వారాహి నవరాత్రులు ఆషాడశుద్ధ పాఠ్యము నుంచి ఆషాడ సుద్దా నవమీ వరకు గల తిధుల రాత్రి సమయంలో వారాహి అమ్మవారిని పూజిస్తారు. వీటిని గుప్త నవరాత్రులు అంటారు. అమ్మవారి వైభవం మనకు శ్రీ విద్యా సంప్రదాయంలో గల నాలుగు ముఖ్య నవరాత్రులు ఆషాడంలో వచ్చే వారాహి నవరాత్రి ఒకటి వారాహి దేవి లలిత పరాభట్టారికా యొక్క సేనాని లలిత యొక్క రథ గజ త్వరగా సైన్య ఫలాలు అన్ని వారాహి ఒక్క అధీనంలో ఉంటాయి. అమ్మవారిని దండాలునాద అన్నారు. లలితా పరమేశ్వరి ఒక్క ఐదు పుష్పమానాల నుంచి ఉద్భవించిన శక్తుల వరాహ ముఖంతో ఆవిర్భవించిన శక్తి శ్రీ మహా వారాహి దేవి లలితా దేవి సైన్యానికి ఆమె సర్వసన్యాధిరక్షరాలు ఆమె ప్రత్యేక రథం ఉంది. దాని పేరు కిరీ చక్రం ఆ రథాన్ని వెయ్యి వారాహాలు లాగుతాయి. రథసారథి పేరు స్తంభినీ దేవి



రచన: టీ. భవాని బిఏ
విజయవాడ
సెల్ : 99083 18467

ఆమె రథంలో దేవతా ఘనమంత కొలువై ఉంటుంది. ఈ ఆషాడ మాసంలో దేవత అనుగ్రహం కలగాలని కోరుకుంటూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి కలకాలం మనమందరం.. ఆషాడ మాసంలో ఏడాదికి ఒకసారి వచ్చే శాఖంబరి దేవి అలంకరణకు మనం ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారును కూరగాయలు పండ్లతో ఆరాధించాలి. ఆహార విషయంలో ఆరోగ్యంగా శాకంబరి అమ్మవారు అనుగ్రహం కలుగుతుంది.. నమ్మకమే దైవం మనల్ని ముందుకు పయనింప చేస్తుంది. ఎటువంటి ఆటంకాలు లేకుండా నిరంతరం మన కృషి ఫలితంగా అమ్మవారు కటాక్షం సదా ఉండాలని ఆకాంక్షిద్దాం..!

# మరో వివాదంలో చిక్కుకున్న

## టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు

**హైదరాబాద్ జూలై 5**



సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావు మరో వివాదంలో చిక్కుకున్నారు. తాజాగా పీటీ వారెంట్ పై పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఓ ల్యాండ్ వ్యవహారంలో వ్యాపారవేత్తను బెదిరించినందుకు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. కంపెనీ వ్యవహారంలో రాధాకిషన్ రావు జోక్యం చేసుకుని సెటిల్మెంట్ చేశారని, రూ. 150 కోట్ల కంపెనీని తక్కువ ధరకే మరొకరికి ఇప్పించారని రాధాకిషన్ రావు పై ఓ వ్యాపారవేత్త ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ఇవాళ పీటీ వారెంట్ కింద అదుపులోకి తీసుకుని నాంపల్లి కోర్టులో హాజరు పరిచి అదుపులోకి తీసుకున్నారు.కిడ్నాప్ చేసి క్రియా హెల్త్ కేర్ సంస్థలో రూ.కోట్ల విలువైన తన షేర్లను నలుగురు డైరెక్టర్ల మీదకు బలవంతంగా బదిలీ చేయించారని ఆ సంస్థ వ్యవస్థాపకుడు చెన్నుపాటి వేణుమాధవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు ఈ ఏడాది ఏప్రిల్‌లో కేసు నమోదు చేశారు. రాధాకిషన్ రావుతో పాటు మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సహా చంద్రశేఖర్ వేగె, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో పరారీలో ఉన్న నిందితుల కోసం జూబ్లీహిల్స్ పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు. హైదరాబాద్‌కు చెందిన చెన్నుపాటి వేణుమాధవ్ హార్వర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ పూర్తి చేసి, ప్రపంచ బ్యాంకులో పని చేశారు. భారత్‌కు తిరిగొచ్చి 2011లో క్రియా హెల్త్ కేర్ సంస్థను ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఖమ్మం జిల్లాలో టెలీ మెడిసిన్, జాతీయ రహదారి అత్యవసర వాహనాల సేవలు అందించే ఈ సంస్థ మొత్తం దాదాపు రూ.250 కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టింది.ఈ సంస్థలో ఇద్దరు శాశ్వత డైరెక్టర్లు వేణు, బాలాజీ, నలుగురు తాత్కాలిక డైరెక్టర్లుగా గోపాల్, రాజ్, నవీన్, రవి ఉన్నారు. సంస్థకు బాలాజీ సీఈవోగా వ్యవహరిస్తున్నారు. 201617 నాటికి సంస్థలో వేణు 60, బాలాజీ 20, గోపాల్ 10, రాజ్ 10 శాతం చొప్పున వాటాలతో షేర్ హోల్డర్లుగా ఉన్నారు. 2018లో నలుగురు తాత్కాలిక డైరెక్టర్లు గోపాల్, రాజ్, నవీన్, రవి కలిసి వేణు పేరిట ఉన్న 60 శాతం షేర్లను తక్కువ ధరకు విక్రయించాలని, సంస్థను పూర్తిగా తామే నడిపించుకుంటామని ఒత్తిడి చేశారు. ఇదే సమయంలో గోల్డ్‌ఫ్ అబోడే ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సీఈవో చంద్రశేఖర్ వేగె పరిచయమవ్వగా, తాత్కాలిక డైరెక్టర్లు షేర్లు విక్రయించాలంటూ ఒత్తిడి తెస్తున్న విషయాన్ని వేణు అతనితో ప్రస్తావించారు. క్రియా సంస్థలో తాను షేర్ హోల్డర్‌గా మారితే నలుగురు తాత్కాలిక డైరెక్టర్లతో బేరసారాలు నడిపేందుకు అవకాశం ఉంటుందని చంద్రశేఖర్ వేగె వేణుకు చెప్పాడు. ఇందుకు అంగీకరించిన వేణుమాధవ్, మొత్తం రూ.40 కోట్ల విలువ చేసే 4 లక్షల షేర్లను చంద్రశేఖర్ పేరిట బదిలీ చేశాడు.ఆ తర్వాత చంద్రశేఖర్ ప్లేటు ఫిరాయించి తాత్కాలిక డైరెక్టర్లతోనూ ఇదే తరహాలో ఒప్పందం చేసుకున్నట్లు ఫిర్యాదులో వేణుమాధవ్ పేర్కొన్నారు. నలుగురు తాత్కాలిక డైరెక్టర్ల వేధింపులు ఎక్కువవడంతో 2018 అక్టోబరు 3న బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశానని వేణుమాధవ్ పేర్కొన్నారు. కొన్ని రోజుల తర్వాత షేర్లు బదలాయించడం లేదని ఆరోపిస్తూ అక్టోబర్‌లో తాత్కాలిక డైరెక్టర్లు కూడా అతనిపై ఫిర్యాదు చేశారు. తొలుత తాను ఇచ్చిన ఫిర్యాదు పట్టించుకోకపోవడంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. ఆ తర్వాత చంద్రశేఖర్, గోపాల్, రాజ్, నవీన్, రవి తదితరులు అప్పటి టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్‌తో కలిసి బలవంతంగా షేర్లు బదిలీ చేయించుకోవాలని పథకం వేశారని ఆయన ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. 2018 నవంబరు 22న ఉదయం ఖాజాగూడ దగ్గర ద్విచక్రవాహనాలపై వచ్చిన ముగ్గురు అడ్డగించి తాము టాస్క్‌ఫోర్స్ పోలీసులమని దాడి చేస్తూ బలవంతంగా టాస్క్‌ఫోర్స్ కార్యాలయానికి తీసుకెళ్లారని,ఎస్ఐ మల్లికార్జున్ వేణును ఇన్‌స్పెక్టర్ గట్టు మల్లు కార్యాలయంలో ఉంచారని తెలిపారు. అప్పటికే చంద్రశేఖర్, గోపాల్, రాజశేఖర్, కృష్ణ, పూర్ణ చందర్‌రావు, బాలాజీ అక్కడికి చేరుకున్నారని, రూ.100 కోట్ల విలువైన కంపెనీ వాటాను చట్టవిరుద్ధంగా బదిలీ చేయాలని బెదిరించడం దారుణమని వారికి చెప్పానన్నారు. గట్టుమల్లు ఆదేశాలతో ఎస్ఐ మల్లికార్జున్ నకిలీ కరెన్సీ కేసులో తీసుకొచ్చిన నిందితుల్ని చితకబాది, తాము చెప్పినట్లు వినకపోతే ఇదే పరిస్థితి తనకూ వస్తుందంటూ బెదిరించారని పేర్కొన్నారు. డిసిపి రాధాకిషన్ రావు వచ్చాక చంద్రశేఖర్ వేగె జోక్యం చేసుకుని డిసిపి చెప్పినట్లు విని డీల్ ముగించాలని సూచించాడని, డీల్‌కు అంగీకరించాలని, ఇంకా ప్రాణాలతో ఉన్నందుకు అదృష్టవంతుడివంటూ తాత్కాలిక డైరెక్టర్లు బెదిరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అదే సమయంలో తన లాయర్ శ్రీనివాస్, స్నేహితుడైన లహరి రిసార్టు యజమాని సంజయ్‌కి కిడ్నాప్ చేసినట్లు సమాచారమిచ్చాడని తెలిపారు. సంజయ్ డిజిపి కార్యాలయానికి వెళ్లి సమాచారం ఇచ్చాడని, డిజిపి ఆఫీసు నుంచి ఇన్‌స్పెక్టర్ గట్టు మల్లుకు కాల్ రాగా,రాధాకిషన్ రావు మాట్లాడి తనకు పైస్థాయి నుంచి ఆదేశాలు వచ్చాయని బదులిచ్చాడని తెలిపారు. మనీ లాండరింగ్, టెర్రరిజం ఆరోపణలు ఉన్నట్లు చెప్పాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. బయటి నుంచి ఎలాంటి సహకారం ఉండదని, ఒప్పందం చేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని రాధాకిషన్‌రావు సూచించాడని, ఒప్పందం చేసుకోకపోతే తప్పుడు ఆరోపణలతో మరిన్ని కేసులు పెట్టిస్తామని తాత్కాలిక డైరెక్టర్లు బెదిరించారన్నారు. తుపాకులు, కర్రలతో బెదిరిస్తూ షేర్లు బదలాయించే ఒప్పందంపై తనతో బలవంతంగా సంతకం చేయించి వదిలేశారని తెలిపాడు. ఈ విషయంపై మీడియా, కోర్టులు, ఇతరులకు సమాచారం ఇస్తే చావు ఎదుర్కోవాల్సి వస్తుందని రాధాకిషన్ రావు బెదిరించాడని, అనంతరం గట్టు మల్లు, ఎస్ఐ బృందానికి రూ.10 లక్షలు ఇచ్చినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు. కిడ్నాప్ చేయించి వాటాలు బదిలీ చేయించే వ్యవహారంలో చంద్రశేఖర్, నలుగురు తాత్కాలిక డైరెక్టర్ల నుంచి అదనంగా రూ.10 కోట్లు తీసుకున్నాడని ఫిర్యాదులో వెల్లడించారు.



# ‘లోకల్‌బాయ్’కు అభిమానుల ఘన స్వాగతం..

హైదరాబాద్‌కు సిరాజ్..
సొంతగడ్డపై ఘన స్వాగతం
పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఫ్యాన్స్

**మెహిదీపట్నం జూలై 5:**

భారత స్టార్ క్రికెటర్ మహమ్మద్ సిరాజ్‌కు.. సొంతగడ్డపై ఘన స్వాగతం లభించింది. 17 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ కరీబియన్ గడ్డపై కొత్త చరిత్ర లిఖించిన భారత క్రికెటర్లకు అభిమానులు హా రతి పడుతున్నారు. ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్ గెలిచిన టీమ్ ఇండియా ప్లేయర్ అయిన సిరాజ్ శుక్రవారం హైదరాబాద్‌కు చేరుకున్నాడు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకో గానే అభిమానుల సం దోహం మొదలైంది. ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరిన ఈ యు వ పేసర్‌కు అడుగడుగునా ఫ్యాన్స్ బ్ర హ్మరథం పట్టారు. మెహదీపట్నం సరోజినిదేవి దవాఖాన నుంచి మొదలైన విజయోత్సవ ర్యాలీ ఉద్గా మైదానం వరకు సాగింది. జాతీయ జెండా పట్టుకుని సిరాజ్ అభివాదం చేస్తూ ముందుకు సాగాడు.

‘బడే మియా, హైదరాబాద్ పేస్‌గన్’ అంటూ ఫ్యాన్స్ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. డీజే సౌండ్స్, బ్యాండ్ మోత, పటాకులతో ఆ ప్రాంతమంతా సంద డి వాతావరణం నెలకొన్నది. తమ అభిమా న క్రికెటర్‌కు స్వాగతం పలికేందుకు ఫ్యాన్స్ రోడ్డుపైకి రావడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఒక దశలో అభిమానులను నియంత్రించేందుకు పోలీసులు లాఠీలు ఝులిపించారు. దీంతో కొంతమంది గాయపడ్డారు. భారీ సంఖ్యలో అభిమానులు రావడాన్ని అంచనా వేయలేకపోయిన పోలీసులు ముందస్తు ఏర్పాట్లలో వైఫల్యం చెందారు.



# పేరెంటింగ్ తప్పక తెలుసుకోవాలి

పిల్లలకు ఐదేళ్ల వయసులో నేర్పించాల్సిన 5 విషయాలు.. తప్పక తెలుసుకోవాలి

పేరెంటింగ్ అనేది చాలా పెద్ద టాస్క్. పిల్లలకు చిన్న వయసులో నేర్పించాల్సిన కొన్ని విషయాలు ఉన్నాయి. ఐదేళ్ల వయసులో పిల్లలకు నేర్పించాల్సిన కొన్ని విధానాలు ఇక్కడ ఉన్నాయి.

పిల్లలతో మానసికంగా సురక్షితమైన సంబంధాలను ఏర్పరుచుకోవడం అనేది ప్రతీ తల్లిదండ్రులు పాటించాల్సిన పద్ధతి. ఎందుకంటే వారితో చిన్న వయసులోనే భావోద్వేగ కనెక్షన్ ఉంటే.. మీరు వారిని సరైన దారిలో నడిపించవచ్చు. వారితో సరిగా లేకుంటే వారి భవిష్యత్ మీద ప్రభావం పడుతుంది. వారితో కనెక్ట్ అవుతూనే ఐదేళ్ల వయసులో కొన్ని విషయాలు తప్పకుండా నేర్పించాలి. అప్పుడే వారు సరైన దారిలో వెళ్తారు.


వారి భావోద్వేగాలను గౌరవప్రదమైన మార్గాల్లో వ్యక్తీకరించేలా ప్రోత్సహించాలి. పదజాలం, కమ్యూనికేషన్ నైపుణ్యాలను విస్తరించడానికి పిల్లలకు సహాయపడాలి.

పిల్లలకు హద్దులను ఎలా నిర్ధారించుకోవాలో నేర్పాలి. ఇతరుల స్థలాన్ని, సరిహద్దులను గౌరవించడం చెప్పాలి. ఉదాహరణకు పెద్దలు బట్టలు మార్చుకునే ప్రదేశానికి రానివ్వకుండా వారికి హద్దులు చెప్పాలి.

ఏదైనా విషయం చెప్పే ముందు క్లారిటీగా ఉండేలా వారికి నేర్పించాలి. అనవసరంగా కంగారు పడకుండా చూసుకోవాలి. విషయాలు చెప్పే ముందు విరామం తీసుకోవడం లేదా ఆపడం వంటి వివిధ కోపింగ్ నైపుణ్యాల గురించి నేర్చుకోవాలి.

తప్పుల ద్వారా నేర్చుకుంటారని వారికి నేర్పాలి. పట్టుదలతో ఉండటం నేర్చుకోవాలి, వారి లక్ష్యాలను చేరుకోవడానికి ప్రయత్నించాలి. అనుభవాలే గొప్ప పాఠాలు అని పిల్లలకు అర్థమయ్యేలా చేయాలి.

అర్థవంతమైన మార్గాల్లో తమ కుటుంబానికి, సమాజానికి ఎలా దోహదపడాలో పిల్లలకు నేర్పించాలి. రోడ్డు మీద చెత్త వేయడం, రోడ్డు క్రాస్ చేయడం, సమాజాన్ని ఎలా చూడాలో నేర్పించాలి. అప్పుడే పిల్లవాడు బుద్ధిపూర్వకంగా, గౌరవప్రదంగా ఉండటం నేర్చుకుంటాడు.



# అంతర్జాతీయ బికినీ డే

ఈ పొట్టి డ్రెస్సును తొలిసారి ధరించిన అమ్మాయి ఎవరో తెలుసా?

సముద్ర తీరంలో బికినీలు ధరించి సరదాగా గడపడం ఈ రోజుల్లో ఎంతోమంది అమ్మాయిలు తిరుగుతూ ఉంటారు. తొలిసారి బికినీ ఎవరు వేసుకున్నారో, దాన్ని ఎవరు తయారు చేశారో తెలుసుకోండి.

బికినీ వేసుకుని సముద్రతీరంలో అందమైన చేపల్లా ఈదే యువతులు ఎంతో మంది. ఆ బికినీల్లో అమ్మాయిలు మెరుపు తీగల్లా కనిపిస్తారు. టూ పీస్ డ్రెస్సుగా పేరు తెచ్చుకుంది బికినీ. దీని పేరు చెబితేనే మనదేశంలో ఎంతో మంది అమ్మాయిలు సిగ్గుతో ముడుచుకుపోతారు. కానీ పాశ్చాత్య దేశాల్లో యువతులు మాత్రం నిత్యం బికినీల్లో సముద్రపు ఒడ్డున జల కన్యల్లా కనిపిస్తూ ఉంటారు. బికినీ అనే పదం పుట్టుక వెనుక ఒక చరిత్ర ఉంది.

అంతర్జాతీయ బికినీ దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 5 న నిర్వహించుకుంటారు. బీచ్ వాక్ కు అమ్మాయిలలో బికినీ బాగా ఫేమస్. కానీ తొలిసారి బికినీని తయారు చేసినప్పుడు దాన్ని ధరించడానికి ఎవరూ ఇష్టపడలేదు. 1946లో తొలిసారిగా జూలై 5న బికినీని తయారు చేశారు. అందుకే ఈ రోజును బికినీ డేగా జరుపుకుంటారు. బికినీ మహిళల స్వేచ్ఛ, స్వాతంత్ర్యంతో ముడిపడి ఉంది.

**బికినీ రూపకర్త :** ఫ్రెంచ్ డిజైనర్ లూయిస్ రీర్డ్ మొదట బికినీని తయారుచేశాడు. మొదట్లో మోడల్స్ ఈ టూ పీస్ డ్రెస్ ను వేసుకునేందుకు ఇష్టపడలేదు. బికినీలో శరీరమంతా కనిపిస్తుండడంతో అప్పట్లో అమ్మాయిలు వేసుకోవడానికి అయిష్టత చూపించారు. చివరికి మిషెల్లీ బెర్నార్డి అనే అమ్మాయి బికినీ ధరించేందుకు ఒప్పకుంది. ఆమె అప్పట్లోనే న్యూడ్ గా డ్యాన్సులు చేసేది. ఆమెకు అదే జీవనాధారం.

**బికినీ పేరెలా వచ్చింది?** ఈ టూ పీస్ క్లాత్ పేరు వెనుక ఒక కథ కూడా ఉంది. నిజానికి బికినీ తయారు చేసిన ప్రదేశానికి బికినీ అటోల్ అని పేరు పెట్టారు. పసిఫిక్ మహాసముద్రంలోని మార్షలీస్ అనే దీవుల సమూహం ఉన్నాయి. అందులో ఒక దీవి పేరు ‘బికినీ అటోల్’. ఈ దీవిలోనే అమెరికా తొలిసారి అణుబాంబు పరీక్షలు నిర్వహించింది. ఈ దీవి పేరునే తీసుకుని లూయిజ్ రియర్డ్ తాను రూపొందించిన టూ పీస్ డ్రెస్ కు పెట్టాడు.

దాదాపు అప్పట్లోని అందరు మోడల్స్, నటీమణులు తొలిసారి బికినీని ధరించడానికి నిరాకరించారు. ప్రకటనల కోసం ఎంత డబ్బు ఇస్తామన్న ఎవరూ ముందుకు రాలేదు. అప్పుడు 19 ఏళ్ల డ్యాన్సర్ మిషెల్లీ బెర్నార్డిని బికినీ ధరించింది. ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా బికినీ ప్రాచుర్యం పొందింది. బికినీ కనిపెట్టిన తర్వాత పలు దేశాల్లో దీన్ని నిషేధించారు. ఇందులో ఇటలీ, అమెరికా, స్పెయిన్ ఉన్నాయి. కానీ బికినీ వేసుకోవడం అనేది మహిళా స్వేచ్ఛకు, భావ ప్రకటనా స్వేచ్ఛకు మధ్య ఉన్న సంబంధం కారణంగా నిషేధాన్ని ఎత్తివేశారు. కేవలం 4 సంవత్సరాల తర్వాత 1950లో బికినీపై నిషేధాన్ని ఎన్నో దేశాలు ఎత్తి వేశాయి. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా బికినీలకు ఫుల్ డిమాండ్ ఉంది. ఇటలీ, స్పెయిన్ వంటి దేశాల మార్కెట్లలో బికినీలకు చాలా డిమాండ్ ఉంది.

బికినీలలో ఇప్పుడు ఎన్నో రకాలు వచ్చాయి. బాండేకిని... అంటే ఎలాంటి స్ట్రాప్స్ లేకుండా వక్షోజాలను పట్టి ఉంటుంది. మైక్రోకిని, మోనోకిని, ఫ్యూబికిని, స్కర్టిని, స్ట్రింగ్ బికినీ.. ఇలా టూ పీస్ క్లాత్ రకరకాల అవతారాలు ఎత్తింది.






# ఆర్థిక అంతరాల 'కుబేర'

అగ్ర కథానాయిక రష్మిక మందన్న వరుసగా భారీ చిత్రాలతో బిజీగా ఉంది. అందులో 'కుబేర' సినిమా ఒకటి. ధనుష్, నాగార్జున ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ పాన్ ఇండియా మల్టీస్టారర్ చిత్రం నిర్మాణం నుంచే ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతున్నది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటున్నది. శుక్రవారం రష్మిక మందన్న ఫస్ట్‌లుక్‌తో పాటు క్యారెక్టర్ ఇంట్రడక్షన్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ట్రాలీ బ్యాగ్ పట్టుకొని కాస్త భయంతో కూడిన చూపులతో ఫస్ట్ లుక్ పోస్టర్ అందరిలో ఇంట్రెస్ట్ క్రియేట్ చేస్తున్నది. ఈ సోషల్‌డ్రామాలో రష్మిక మందన్న పాత్ర కీలకంగా ఉంటుందని చిత్రబృందం పేర్కొంది. సమాజంలోని సాంఘిక, ఆర్థిక అంతరాలను చర్చిస్తూ దర్శకుడు శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారని సమాచారం. ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.



# రెండింతల వినోదం..

పూరి జగన్నాథ్ దర్శకత్వంలో కావ్య థాపర్, రామ్ పోతినేని కథానాయకుడిగా రూపొందిస్తున్న 'డబుల్ ఇస్మార్ట్' చిత్రం షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. ప్రస్తుతం నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా శుక్రవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇటీవలే విడుదల చేసిన 'స్టెప్పా మార్' పాటకు మంచి స్పందన లభించిందని, ఓల్డ్‌సిటీ శంకర్‌గా రామ్ పాత్ర మాస్ అంశాలతో ఆకట్టుకుంటుందని, ప్రేక్షకులకు డబుల్ ఎంటర్‌టైన్‌మెంట్ గ్యారంటీ అని చిత్రబృందం పేర్కొంది. కావ్య థాపర్, అలీ, గెటప్ శ్రీను తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: సాయి కె నాయుడు, జియాని జియాన్నెలి, సంగీతం: మణిశర్మ, నిర్మాతలు: పూరి జగన్నాథ్, ఛార్మికౌర్, రచనదర్శకత్వం: పూరి జగన్నాథ్.







# 'కల్కి 2898' రూ.1000 కోట్లను చేరుతుందా?

కల్కి, ప్రభాస్, నాగ్ అశ్విన్.. ఇప్పుడు ఈ మూడు పేర్లు హాట్‌టాపిక్. ప్రస్తుతం ఎక్కడా విన్నా 'కల్కి 2898 ఏడీ' గురించే చర్చ జరుగుతుంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రేమికులను అమితంగా ఆకట్టుకుంటున్న సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ.1000 కోట్లకు పైగా వసూలు చేస్తుందని అంచనా వేస్తున్నారు ట్రేడ్ పండితులు. అయితే కేవలం విదేశాల్లోనే ఈ చిత్రం రూ.150 కోట్లకు పైగా వసూలు చేస్తుందని చెబుతున్నాయి సినీ వర్గాలు. ఈ చిత్ర విజయంలో కీలక భూమిక పోషించిన నాగ్ అశ్విన్, ప్రియాంకదత్, స్వప్నదత్‌లు మాత్రం సినిమా కలెక్షన్ల కంటే ముఖ్యంగా ఓ అద్భుతమైన సినిమాను ప్రేక్షకులకు అందించామనే సంతృప్తి మాకు ముఖ్యమని చెబుతున్నారు. ఈ చిత్రం వసూళ్లు ఈ స్థాయిలో వుండటానికి కారణం ప్రభాస్ లాంటి యూనివర్సల్ స్టార్ ఈ సినిమాలో హీరోగా వుండటం, అమితాబచ్చన్, కమల్‌హాసన్ లాంటి గొప్ప నటులు నటించడం, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే మరో కీలక పాత్రలో కనిపించడం ఇవన్నీ ఒకెత్తు అయితే.. ముఖ్యంగా హాలీవుడ్ స్థాయిలో వున్న ఈ చిత్రం మేకింగ్‌లోని ప్రతి సన్నివేశాన్ని చూసి ప్రేక్షకులు మైమరిచిపోతున్నారు. ముఖ్యంగా చిత్రంలో వున్న హాలీవుడ్ స్థాయి గ్రాఫిక్స్, విజువల్స్ చూసి, తెలుగు సినిమా స్థాయిని ప్రశంసిస్తున్నారు. దీంతో పాటు ఈ చిత్రానికి సమయం కూడా కలిసొచ్చింది. ఈ మధ్య కాలంలో ఇంతటి భారీ స్థాయి సినిమా రాకపోవడంతో పాటు సినిమాకు లాంగ్ వీకెండ్ అడ్వాంటేజీగా మారింది. సినిమాలో కీలకంగా వున్న బుజ్జి కారు, ఇలా సినిమాలో పాటు చిన్నపిల్లల నుండి పెద్ద వాళ్ల వరకు అలరించే అంశాలు ఈ చిత్రంలో వుండటం కూడా మరో కారణం. యూనివర్శల్ కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ప్రేక్షకులు కొత్త అనుభూతిని పంచుతుంది. చాలా కాలం తరువాత థియేటర్లు ప్రేక్షకులతో కళ కళలాడుతున్నాయి. గత కొంతకాలంగా సినిమాలు లేక, సరైన కంటెంట్‌తో సినిమాలు రాక విసిగిపోయిన ప్రేక్షకులకు ఈ సినిమా కొత్త అనుభూతితో పాటు మంచి సినిమా చూశామన్న ఆనందాన్ని ఇచ్చింది. అందుకే ప్రేక్షకులు ఈ చిత్రానికి అత్యంత భారీ విజయాన్ని అందించారు. ఈ కలెక్షన్ల సునామీ రూ.1000 కోట్లకు పైగా చేరుకుంటుందని అందరూ అంచనా వేస్తున్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com